# తండ్రి యొక్క శక్తిగా కుమారుడు

క్రీస్తును దేవుని జ్ఞానముగా పరిశీలించడంలో మనం కొంత కాలం గడిపాం. సృష్టిలో దేవుని యొక్క జ్ఞానాన్ని క్రీస్తు యొక్క పూర్వపు ఉనికి కనుపరచింది. సృష్టిలో దేవుని జ్ఞానాన్ని గూర్చి పాత నిబంధనలోని దైవ జనులు హెచ్చయిన భాషలో మాట్లాడినా, "దేవత్వంలోని రెండవ వ్యక్తి" యొక్క పదాల్లో మాత్రం వారెన్నడూ పలుకలేదు. మరోవైపు క్రొత్త నిబంధనయైతే, కాలానికి ముందు క్రీస్తు దేవుని జ్ఞానమైయుండి సృష్టి నిర్మాణంలో పాలుపొందినట్టు గుప్తం చేసింది లేక ఉద్ఘాటించింది.

కుమారుడైన దేవుని గూర్చి యిప్పుడు మరొక అధ్యయనం చేద్దాం. నరావతారానికి లేక బేత్లెహేములో ఆయన జననమునకు ముందు వాక్యముగా క్రీస్తు అనే పరిశోధనకు చెందుతుంది. మన గత పాఠంవలెనే, దీనికి సంబంధించిన క్రొత్త నిబంధన లేఖన భాగాలకు వెళ్ళుదాం. సృష్టిలో దేవుని వాక్యమును గూర్చిన సమాచారాన్ని కలిగి ఉండి, ఈ అంశం మీద పాత నిబంధన బోధను కనుగొనడానికి వెళ్దాం.

## క్రొత్త నిబంధన బోధ

క్రొత్త నిబంధనలో, సినాప్టిక్ గాస్పుల్స్ అని పిలువబడే[1] వాటిలో మత్తయి, లూకాలయందు యేసు యొక్క జననం వ్యక్తిగతంగా దేవుడు ఈ లోకానికి అరుదెంచినట్టు త్వరగా నొక్కి పలికాయి. బాలుడైన యేసు ఇమ్మానుయేలని మత్తయి గుర్తించింది; అంటే "దేవుడు మనకు తోడు" అని అర్థం. లూకా ఆయనను "దేవుని కుమారుడు"గా తెలిపాడు. కన్యయైన మరియ క్రీస్తు అను శిశువును కన్నది పరిశుద్ధాత్మవలన కలిగిందని ఆ రెండు రచనలు పలికాయి (మత్తయి 1; లూకా 1).

### "ఆదియందు"

యోహాను సువార్త వేరే పంథాను అనుసరిస్తుంది. తొలిపలుకు (1:1–18) యేసు జన్మ యొక్క వివరాలతో సంప్రదించలేదు. మత్తయి, లూకాలు యిచ్చినట్టు యిది వంశావళులను యివ్వదు (మత్తయి 1; లూకా 3). దానికి బదులు, దాని ప్రారంభ ప్రతిపాదన దాదాపుగా మనస్సును పిచ్చెక్కేలా చేస్తుంది! కాలం యొక్క విస్తృతి మీదుగా ప్రతిధ్వనించే పద ప్రయోగంలో యోహాను 1:1 ఆరంభమౌతుంది: "ఆదియందు."[2] మనం వెంటనే ఆది. 1:1ని[3] ఆలోచిస్తాం.

"ఆదియందు" అనే పదాన్ని మరల మరల అందాం. మనం అలా చేసినట్లయితే, వెంటనే ఒక ప్రశ్న వస్తుంది: "ఆదియందు ఏమి?" బైబిల్లో దేవుని గూర్చి తెలియచేసేదంతా ఆది. 1:1; యోహాను 1:1లోని వాక్సరణి మాత్రమే అయ్యుంటే, దేవుని యొక్క ఆరంభాన్ని

గూర్చి లేఖకులు మాట్లాడుతున్నారనే తీర్మానానికి వచ్చియుండేవారమే. ఏదియేలాగున్నా, దేవుని శాశ్వత ఉనికి అనేది లేఖనాల చర్చనీయాంశాలలో ఒక ప్రధానమైన అంశమైయుంది. గనుక, ఈ సందర్భంలో బైబిలు వ్యాఖ్యానంలోని ఒక సుప్రసిద్ధమైన సూత్రాన్ని యిక్కడ వర్తింపజేద్దాం: అదే *అంశంమీద నున్న* స్పష్టమైన *బైబిలు బోధను వ్యతిరేకించేలా గూఢమైన లేఖన భాగాన్ని* ఎన్నడు వ్యాఖ్యానించ వద్దు. అలాగున, ఆది. 1:1లోను యోహాను 1:1లోను ఉన్న "ఆదియందు" అనే పదం దేవుని యొక్క సృష్టి కార్యక్రమాన్నే తప్ప, ఆయన ఉనికిని ఎంత మాత్రమును సూచించడం లేదు.

ఆది. 1:1 "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని చెప్పింది. సృష్టి కార్యమంతటిని సమగ్రంగా తెలిపిన ప్రతిపాదనలో యిది కన్పిస్తుంది. దీని వెంట సృష్టియొక్క నిర్మాణం వివరించబడింది. ఏదియేలాగున్నా, సృజించిన విధానంలో దేవుని యొక్క సంబంధం, సృష్టి నిర్మాణ మంతటిలోనున్న సంబంధాన్ని మనం గమనించాలి.

సృష్టిలో క్రీస్తు ఏమి జరిగించాడో యోహాను 1:1-3లో ఆశ్చర్యకరంగా వర్ణింపబడింది:

> ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.

వాక్యము దేవుడైయుండెను; వాక్యము దేవుని యొద్ద ఉండెను. ఆయన ద్వారా సమస్తం కలిగాయి. ఇక్కడ మనకు గుర్తింపు, బాంధవ్యము, చర్య ఉన్నాయి. సంగ్రహించబడిన ఈ ప్రతిపాదనలో, పైకి విరోధంగా ఉన్నట్టు కన్పించి లోపల యథార్థత గోచరిస్తుంది: దేవుని సులభ సాధ్యత చుట్టు సంక్లిష్టత (అనేకమైనవి) ఆవరించియుంది.

### లోగోస్[4]

లోగోస్ (వాక్యము) సృష్టి ఆరంభమందు ఉన్నాడు. సృష్టి ఆరంభమైనప్పుడు వాక్యము ఉన్న కారణాన, సృష్టి ఆరంభానికి ముందుగానే వాక్యముంది. మొదట అక్కడ కార్పెంటర్ అనేవాడు లేకుండ యిల్లు కట్టగలడా? వాక్యము ముందుగా ఉన్నట్టు స్పష్టమైంది. ఆయన ఉన్నాడు. వాక్యము దేవునితో కూడా ఉన్నాడు. ఇది బాంధవ్యాన్ని గూర్చి తెలుపుతుంది.[5] సృష్టి నిర్మాణ కార్యక్రమంలో ముందు ఉనికి కలిగియున్న వాక్యము ఎవరితో సంబంధం కలిగియున్నట్టు? "... [దేవుడు] తన కుమారుని ద్వారా మనతో మాట్లాడుతున్నాడు, ... ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను" అని హెబ్రీ. 1:2 చెప్పుతుంది (హెబ్రీ. 2:9ని కూడా చూడు). అప్పుడు, యిక్కడ, నరావతారానికి ముందుగానే తండ్రి / కుమారుల బాంధవ్యం ఉంది. తరువాత, నరావతార రూపంలోని విమోచనా కార్యములో యిదే కుమారుడు మనకు యేసుగా సూచింపబడ్డాడు. ఏదియేలాగున్నా, దేవత్వము యొక్క పూర్వపు ఉనికి తండ్రి కుమారులనేది నిరంతరమైనది గనుక నరావతారం మీద అది ఆధారపడి యుండలేదని మనం స్మరించాలి (మననం చేసుకోవాలి).

"ఈ దినము అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను" హెబ్రీ. 1:2లోని

ప్రతిపాదన పూర్వపు ఉనికి యొక్క స్థితిలో వాక్యము నిజంగా దేవుడైయున్నట్టు భావిస్తుందా? దేవునితో ఉన్న కుమారత్వానికి దేవుడని భావమా? జవాబు సందర్భం మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, దేవుని ప్రజలు "సజీవుడగు దేవుని కుమారుల"ని బోధించడానికిగాను హోషేయ 1:10ని పౌలు రోమా 9:26లో ఉపయోగించాడు. ఈ ప్రతిపాదనలను బట్టి దేవుని "కుమారులు" అంటే దైవికమైన వ్యక్తులని ఎవరూ తీర్మానించరు.

ఏదియెలాగున్నా, నరావతారానికి ముందున్న వాక్యము అయ్యున్న దేవుని కుమారుడు దేవుడనే సందేహం ఎవరికైనా కలిగితే, మనం హెబ్రీ. 1:8ఎ ని మాత్రమే చదువ వలసివస్తుంది: "[దేవుడు] తన కుమారుని గూర్చియైతే – దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచును." హెబ్రీ రచనలోని యితర అనేక వచనాలవలె, యిది పాత నిబంధన కొటేషన్ అయ్యుంది. ఇది కీర్తన. 45:6నుండి తీయబడింది. హెబ్రీ రాజుకును తన పెండ్లికుమార్తెకును వివాహం జరిగే సందర్భంలో ఉపయోగింపబడే రాజ వైవాహిక కీర్తనయై ఉంది. ఈ కీర్తనలోని మూడు వాస్తవాలు మన పరిశీలనకు ప్రాముఖ్యమైనవై ఉన్నాయి: (1) రాజు దావీదు వంశస్థుడనేది విదితం. (2) దావీదులోగాని లేక అతని సంతతిలో వేరెవ్వరిలోనే గాని పాక్షిక నెరవేర్పు మాత్రమే ఈ కీర్తన కనుగొంటుంది. (3) క్రొత్త నిబంధన లేఖకుడైన హెబ్రీ రచయిత దీనిని మెస్సీయాకు వర్తింపజేయడంలో దాని పూర్తి ప్రభావం ఆశ్చర్యకరంగా సంగతిని విశదపరచింది! కీర్తన. 45:6, 7ను – దావీదు యొక్క రాజ వంశంలో మహా ఘనంగా నెరవేర్చబడిన మెస్సీయా సంగతిని హెబ్రీలో వర్తింపజేయబడింది. తండ్రియైన దేవునిచే వ్యక్తిగతంగా చేయబడిన సంబోధనగా అది రూపించబడింది (5 వ.), కుమారుని (8 వ.) దేవుడని పిలిచాడు (దేవుడు)![6]

అందువలన, దేవునికిని యోహాను 1:1–3లో తెలుపబడిన వాక్యమునకును మధ్యగల సంబంధం, వాస్తవంగా తండ్రి/కుమారుల బాంధవ్యం. నిత్యుడగు తండ్రియు, నరావతారానికి ముందున్న కుమారుడును దేవత్వమందున్నట్టు తీర్మానం చేయవలసి ఉంటుంది. అందువలన, లోకసృష్టికి సంబంధించిన ప్రతి లేఖన భాగంలోను నిత్యుడగు తండ్రి / కుమారుడు అనే సంబంధం దేవునియందు గుప్తమైయుంది. నిజంగా, "వాక్యము (logos) దేవుడై యుండెను … సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు" అని యోహాను వ్రాశాడు.

సమస్తాన్ని దేవుని యొక్క శక్తి కలిగించిందనే ఒప్పింపు క్రొత్త నిబంధనయంతటికీ వర్తిస్తుంది. ఏదియెలాగున్నా, ఆ శక్తి పూర్తిగా సాధించినదాన్ని లోగోస్ ద్వారా వ్యక్తపరచ బడింది. లోగోస్– ముందుగా ఉన్న కుమారుడు, తరువాత నరావతారియైన కుమారుడైన దేవుడు – క్రొత్త నిబంధన రచనలను సంపూర్తి చేసిన యోహాను రచనలవలననే ప్రాముఖ్యంగా చెప్పబడ్డాడు. ఈ అభివృద్ధి యొక్క దృశ్యం ఈ క్రింద యివ్వబడింది:

సృష్టి దేవుని కార్యమని ప్రభువైన యేసు మాట్లాడినట్టు మార్కు సువార్తలో మనం కనుగొంటాం (మార్కు 10:6; 13:19). సంఘము యొక్క ఆరంభ దినాల్లో, సమస్తమును సృజించినవాడు దేవుడని శిష్యులు గుర్తించారు (అపొ. 4:24). 1 కొరింథీని పౌలు వ్రాసినప్పుడు, "ఆయననుండి సమస్తమును కలిగెనని" తండ్రియైన దేవుని గూర్చి

మాట్లాడాడు మరియు, "ఆయన ద్వారా సమస్తమును కలిగినట్టు" యేసు క్రీస్తును గూర్చి అతడు తెలిపాడు (1 కొరింథీ. 8:6). తండ్రి కుమారులు సృష్టి కార్యక్రమములో ఉన్నట్టు పౌలు చూపుతున్నాడు. కుమారుని అతడు లోగోస్ (వాక్యానికి)కు జతచేయలేదు. రోమా పత్రికలో, ఆయన మూలమునను, ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తమును కలిగినవని పౌలు దేవుని గూర్చి తెలిపాడు (రోమా 11:36ఎ). తరువాత, "దేవుడు సమస్తమును సృజించినవాడుగా" ఎఫెసీ పత్రికలో మాట్లాడతాడు (ఎఫెసీ. 3:9బి). కొలస్సీలో కుమారుడు దేవుని స్వరూపియైనట్టు మాట్లాడాడు. ఆయన సృష్టికి ముందుగానే ఉన్నట్టు; దానిమీద ఆధిపత్యం ఉన్నట్టు, దాన్ని నిర్వహింపజేస్తున్నట్టు చెప్పాడు. కొలస్సీ 1:15–17ఎ యిలా అంటున్నది:

> ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు.

సృష్టిలో దేవుని కుమారుని యొక్క వ్యక్తి(త్వము), స్థానము, పాత్ర అనేవాటిని వివరముగా వర్ణిస్తూ ఈ లేఖన భాగము హెచ్చు స్థాయిలోనికి కొనిపోతుంది. దేవుని యొక్క శక్తి యిక్కడ చాలా ఘనంగా చిత్రింపబడింది. అంతర్భావాన్ని సూచించే యింకను యితర లేఖన భాగాలలో, తన కుమారుని ద్వారా దేవుని ఆజ్ఞవలన సృష్టి సంభవించినట్టును, మహత్తుగల ఆయన మాటయే దాని నిలబెట్టుతూ ఉన్నట్టును ఉంది:

> పూర్వకాలమందు నానాసమయములలోను నానావిధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయనద్వారా ప్రపంచములను నిర్మించెను ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి. దేవదూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామముపొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను (హెబ్రీ. 1:1–3).

> ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము (హెబ్రీ. 11:3).

> ఏలయనగా పూర్వమునుండి ఆకాశముండెననియు, నీళ్లలోనుండియు నీళ్లవలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యమువలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు (2 పేతురు 3:5).

యోహాను సువార్తలో స్పష్టంగా చెప్పబడిన లోగోస్ భావనను ఈ లేఖన భాగాల్లోనికి

చొప్పించాలనే శోధన కలుగుతుంది. సర్వసాధారణంగా, క్రొత్త నిబంధన చదివేటప్పుడు మొదట సువార్తలు చదవడం జరుగుతూ ఉంటుంది. ఏదియెలాగున్నా, కాల క్రమాన్నిబట్టి మాట్లాడితే, యోహాను రచనలే క్రొత్త నిబంధనకు కడపటి రచనలు.

క్రొత్త నిబంధన చివరిలో యోహాను యొక్క భయానకమైన ప్రకటన జరిగేవరకు దేవుని సృష్టి కార్యంలోని సంపూర్ణమైన ప్రకాశము తెర తీయబడలేదు అని దీని భావం. లోగోస్ / వాక్యము, ముందు ఉనికి కలిగియున్న కుమారుడు, తదుపరి నరావతారియైన కుమారుడైన దేవుడు, తండ్రియైన దేవుని యొక్క శక్తి బలమునొసంగు శక్తిగా కనుపరచ బడ్డాడు. ఈ లోగోస్/వాక్యము ఇంతకుముందు ఉనికిలో లేని విశ్వాన్ని ఉనికిలోనికి తెచ్చాడు; అది అంతయు శోధింప శక్యముకాని దేవుని జ్ఞానమును, మరియు బలమునగు వాటి యొక్క పరిపూర్ణ ప్రదర్శనయైయున్నది.

## పాత నిబంధన ఉపదేశము

పాత నిబంధనను మనం చూడగా మనమెంతో నోచుకున్న వారిగా లేక ధన్య జీవులుగా మనకు తెలియవస్తుంది. అప్పటి పాఠకులకు గుడ్డిగా కన్పించే లేక స్పష్టంగా గోచరము కాని అనేక పాత నిబంధన సత్యాలను నేడు మనం గ్రహించ గలుగుతున్నాం.[7] అధికంగా యివ్వబడిన క్రొత్త నిబంధన యొక్క ప్రత్యక్షతవలన విశదపరచబడుటను బట్టి యిది సాధ్యమయ్యింది. ప్రాచీన కాలపు హెబ్రీయులు గ్రహించలేని అనేకమైన పాత నిబంధన లేఖన భాగాలు యిక్కడ వ్యాఖ్యానింపబడినట్టు మనం కనుగొంటాం.

సృష్టించిన దేవుని శక్తి వద్దకు వచ్చినప్పుడు పాత నిబంధన ఏకధాటిగా లోతైన అంతర్భావంతో పలుకుతుంది. కీర్తనలలో, సృజింపగల తన శక్తితో దేవుడు నిత్య నివాసిగా ప్రశంసించబడ్డాడు (కీర్తన. 90:2; 102:25-27). ప్రవచనపు సాహిత్యంలో, మానవాళి యంతటితో కూడా, తన సృష్టిలో పని కలిగియుండి, దానికి అతీతుడై, తాను మాత్రమే దానికి ఏలికయైయున్నట్టు దేవుడు వర్ణించబడ్డాడు (యెషయా 40:21-26; 44:24; 45:12; యిర్మీయా 10:16).

యెహోవా సృష్టికర్తయనే పాత నిబంధన భావన పూర్ణమైన గొప్పతనంతో కూడి యుంది. దేవుడు సర్వశక్తుడు, ఏలిక, సర్వాధిపతి, అన్నిటికంటె అధికుడై, సమీపమున నున్నవాడై, తన సృష్టియందు ప్రత్యేకించిన తన మానవ సృష్టియందు అక్కర గలవాడై యున్నాడు. ఆదికాండం 1; 2ల్లో దేవుని సృష్టి కార్యక్రమం యొక్క సమచారాన్ని మనం చదువుతూ ఉండగా కలిగిన ఈ గౌరవ భావాలు మనతో తీసికొని వెళ్లడం న్యాయమా? కావచ్చు.

దేవుడు భూమ్యాకాశములను సృజించినట్టుగా ఆదికాండం ఆరంభమౌతుంది. ఇది ఛాయాస్పదమైన ప్రతిపాదన, ప్రతి దానిని కవర్ చేస్తుంది. అగాధ జలములమీద దేవుని ఆత్మ అటు యిటు తిరుగుచుండగా, దేవుని యొక్క అభీష్టమైన కార్యాన్ని బట్టి అంధకారము శూన్యములోనుండి వెలుగును, దాని వెంట క్రమమైన సృష్టియు బయలుదేరింది. “మనము మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము” అని దేవుడు పలికినది

మనం చూచేవరకు సృష్టి యొక్క క్రమం కొనసాగింది (ఆది. 1:26, 27). ఈ సమాచారము యొక్క సంగ్రహము మరియు వివరణ ఆది. 2:4–25 వరకు యివ్వబడింది. దేవుడు చేసిన మానవ సృష్టిని గూర్చిన వివరాలు ఆది. 2:7, 21, 22లో యివ్వబడ్డాయి.

విశ్వం యొక్క క్రమం వెనుక దాగియున్న వివరాలు బయటికి వస్తు మనం తెలిసి కొన్నంతగా, ఆదికాండం వ్రాసినప్పుడు మోషే ఎరిగి యుంటాడని మనం ఊహించ కూడదు. తనకు ఏది బయలుపరచబడిందో దానినే మోషే వ్రాశాడు. తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, ఆత్మయైన దేవుడు ఈ విశ్వం యొక్క సృష్టి కార్యక్రమంలో పని కలిగియున్నారన్నట్టు అతనికి బయలుపరచబడిందా? దేవుని గూర్చి *'elohim* అనియు, దేవుని ఆత్మ *ruah 'elohim* అనియు ఆది. 1:1, 2లో ప్రత్యేకించి ప్రస్తావించబడింది. దేవుని ఆత్మ సృష్టి కార్యక్రమంలో పాల్గొన్నట్టు యితర వివరణలు మనకు తెలియజేస్తాయి (యోబు 33:4; కీర్తన. 104:30). దేవత్వాన్ని గూర్చి మోషే యొక్క భావనను యింకా అర్థం చేసికొనడానికి మూడు ప్రశ్నలను మనం చూద్దాం.

"దేవునికి *'elohim* అనే బహువచనపు నామవాచకాన్ని ఉపయోగించినప్పుడు బహు దేవతత్వాన్ని మోషే చూచాడా?" అనేది మొదటిది. జవాబు, "లేదు" అని. షేమాయందు ఇశ్రాయేలీయులందరి విశ్వాసపు పునాదిని ప్రకటించినవాడు మోషే: "ఇశ్రాయేలూ వినుము! మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా" (ద్వితీయో. 6:4). ఈ గొప్ప ఊద్ఘాటనలో చిత్రం స్పష్టంగా ఉంది: దేవుని నామంలో బహువచన రూపాన్ని మోషే ఉపయోగించినా, దేవుడు వాస్తవంగా ఒక్కడే అని అతడు చెప్పుతున్నాడు. దేవుని సృష్టి కార్యాన్ని వర్ణించడానికి గాను ఆదికాండపు టెక్స్ట్ *bara'* అనే ఏకవచనపు క్రియా పదాన్ని, "ఆయన సృజించెను" అనే భావంతో ఉపయోగించింది ఆలోచనలో ఏకత్వాన్ని యిది సూచిస్తుంది.

"మనము మన స్వరూపమందు మనపోలికె చొప్పున నరులను చేయుదము" అనే ప్రతిపాదనలో బహువచనపు సర్వనామాలు ఉపయోగించినందున, మోషే బహుదేవ తత్వాన్ని చూచాడా? అనేది రెండవ ప్రశ్న. మోషే ఒకే దేవునియందు విశ్వసించినట్టు ముందుగా చూచాం, కాని బహువచనపు సర్వనామాలను అతడు ఉపయోగించడాన్ని బట్టి ప్రశ్న యింకా మిగిలే ఉంది. ఈ సందర్భంలో లేఖనము యొక్క భావం ఏమిటాయని మనం ప్రయాసపడుతున్నామేగాని, అది ఏమి చెప్పిందాయని కాదు. దేవుని యొక్క అసమాన స్వభావాన్ని ప్రత్యక్షత, భాష అనుమతించినంత మేరకు మోషే తెలియపరచి యుండవచ్చు.

మూడవ ప్రశ్న ఏమంటే: మనం ప్రస్తావించిన దైవ ప్రేరేపితులగు యితర లేఖకుల వలెనే, వాస్తవంగా, తాను గ్రహించిన దానికంటె అధికంగా చెప్పాడా? దీనికి జవాబు "అవును." దేవత్వంలో ముగ్గురు వ్యక్తులున్నారన్న భావన మోషేకు కలిగినట్టు ఏ సూచనా లేకపోయినా, తరువాత కలిగిన ప్రత్యక్షతకు అనుగుణ్యంగా దేవుడు (essence) సారములో ఒకటిగాను, వ్యక్తులుగా ముగ్గురున్నట్టు కన్పిస్తాడు. ఆదికాండం 1:26లోని బహువచనపు సర్వనామాలలో దేవుని సంపూర్ణత యొక్క కట్టకడపటి సత్యం బయలుపరచబడిందని మనం తీర్మానించవచ్చు. దీనికి భిన్నంగా ఉండడం నిజంగా కష్టమే.[8]

సం(గహ సందేశమేమంటే, దేవుని యొక్క సర్వసంపూర్ణత సృష్టి కార్యము చేయుటలో నిమగ్నమైయుంది. అందులో, తం(డియైన దేవుడు, (తన నరావతారానికి ముందున్న లోగోస్) కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడు పని కలిగియున్నారు.

---

సూచనలు

[1]మత్తయి, మార్కు, లూకాలను సినాప్టిక్ గాస్పల్స్ అంటారు, ఎందుకంటే – ప్రభువైన యేసు యొక్క జీవితం, పరిచర్య అనేవాటిని ఒకే విధంగా అవి తెలుపుతాయి. [2]*En arche* = "ఆదియందు" – గ్రీకు యోహాను 1:1. [3]*Bre'shith* = "ఆదియందు" – హెబ్రీ ఆది. 1:1. [4]*Logos* "వాక్యము" అనేదానికి గ్రీకు పదం. [5]*Pros,* అనే పదాన్ని ద్వితీయా విభక్తితో ఉపయోగించినప్పుడు, ప్రాథమికంగా, "దగ్గరనున్న" లేక "బాంధవ్యం" కలిగిన అనే అర్థమిస్తుంది. ఈ లేఖన భాగంలో proston theon అంటే "దేవునితో" అని భావం. [6]"ప్రాచీన కాలంలో దావీదుగాని, అతని సంతతిలో ఎవరేగాని వీలుకలిగేదాని కంటే, ఈ మెస్సీయా కేవలం దేవుని కుమారుడుగా (5 వ.) కాక వాస్తవానికి దేవుడు అని సంబోధింపబడవచ్చు ..." (F. F. Bruce, *The Epistle to the Hebrews* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964], 20). [7]"ఇతరులు యేసును దైవముగా చూచారా?" అనే సప్లమెంటరీ వ్యాసంలో చూడు. [8]*na'aseh* అంటే, "చేయుదము' ' అర్థమిచ్చే సామూహిక పదాన్ని కనుగొంటాం. హెబ్రీలో ఈ వ్యాకరణ రూపాన్ని ఒత్తి పలకడానికి ఉపయోగిస్తారు. ఈ సందర్భంలో, అది కుమారుడైన దేవునికిని, ఆత్మ దేవునికిని తమ పోలికలో నరులను చేద్దామనే మనఃపూర్వకమైన, అధికార పూర్వమైన తం(డియైన దేవుని విన్నపం.

## లోగోస్ అనే పదం

యోహాను లోగోస్ అనే పదాన్ని ఎందుకు ఉపయోగించాడు, అంతకంటెను ముఖ్యంగా, దాని భావాన్ని ఎందుకు అంత ఖచ్చితంగా లేక సరిగా వివరించాడు? క్రొత్త నిబంధనలో ఉపయోగించక ముందే లోగోస్ అనే పదం చాలా అర్థంతో కూడినదిగా ఉంది. లోగోస్‌లో యిమిడియున్న తలంపులు గ్రీకు తాత్వికులకు, అందులో ప్రత్యేకంగా స్తోయికులకు[1] బహు ఆకర్షణీయంగా ఉండేయి. స్తోయికుల భావాలను ఆరంభంలో వృద్ధిపరచిన ఎఫెసువాడైన హిరాక్లిటస్, భౌతిక శాస్త్ర కట్టుబాటులో లోగోస్‌ను ప్రకృతి చట్టంగా చూచాడు. శతాబ్దాలు గడచిన పిమ్మట (క్రీ.పూ. 300 ప్రాంతంలో) కుప్రవాడైన జెనో స్తోయికుల విశ్వాసానికి స్థాపకుడుగా గుర్తింపబడ్డాడు. ఏథెన్సులోని పాఠశాలలో, విశ్వంలోని రీజన్‌గా అతడు స్పష్టంగా కూర్చాడు – సమస్తమైన వాటికి వాటి క్రమము, ఆకారము, సమన్వయతనిచ్చిన రీజన్ అని అతడు అన్నాడు. దేవునియందలి తన విశ్వాసములో లోగోస్ సృజించే అగ్నిగా, కొన్ని సార్లు *pneuma* (ఆత్మ) అని పిలువబడింది. ఈ విధంగా స్తోయికులు లోగోస్‌ను ప్రకృతిలో క్రమముగాను, కార్యకారణ భావంగాను చూచారు; వ్యక్తపరచడంలో రీజన్‌గాను, వాక్యంగాను; దైవ శాస్త్రంలో సమస్తాన్ని ప్రసాదించే హేతుబద్ధమైన ఆత్మగాను ( రేషనల్ స్పిరిట్‌గాను), అన్నిటితో సంబంధం కలిగియున్నది

గాను వారు చూచారు.[2]

క్రీ.శ. మొదటి శతాబ్దపు లోకము, క్రైస్తవ్యం యొక్క ప్రారంభాన్ని తిలకించింది. యెరూషలేములో ప్రారంభింపబడి, క్రీస్తునందలి రక్షణ మరియు సువార్త యొక్క నిరీక్షణ మధ్యధరా సముద్రము చుట్టుపట్ల ప్రకటింపబడింది. ఆ శతాబ్దం ముగిసేలోపుగా, దైవ ప్రేరేపితులైన మనుష్యులు విశ్వాసాన్ని రచనలో పెట్టారు. ఈ రచనలు, కోయినే (సామాన్యమైన) గ్రీకును – దేవుని స్వభావాన్ని, ఆయన పనిని, మానవులపట్ల ఆయన చిత్తాన్ని వర్ణించడానికి ఉపయోగించుకున్నాయి.

క్రీ.శ. మొదటి శతాబ్దపు మధ్య కాలానికి, ఫైలో అనేవాడు లోగోస్ అనే భావనను యూదుల మరియు క్రైస్తవుల దైవ శాస్త్రపు తలంపులలో చిత్రించి చూపాడు. ఫైలో అనేవాడు గ్రీకు భాషకు సంబంధించిన యూదా మత తాత్వికుడు. ఐగుప్తులోని అలెగ్జాండ్రియాలో పెదిగి విద్య నభ్యసించినవాడై, పాత నిబంధన లేఖనాల్లోను, గ్రీకు తత్వశాస్త్రంలోను బహు లోతుగా వెళ్లినవాడైయున్నట్టు అతని రచనలలో రుజువు చేయబడతాయి. దృష్టాంతములను ఉపయోగించి పాత నిబంధనను అతడు తిరిగి వ్యాఖ్యానించడంలోను, మరియు గ్రీకు తాత్విక సూత్రాలు ఆ దినాల్లో తమ ప్రభావాన్ని కనుపరచాయి, నవీన కాలాల్లో కూడా అవి యింకా అవసరమన్నట్టు నిలిచియున్నాయి. చరిత్రయొక్క గమనాన్ని నడిపించే డివైన్ డైరెక్టివ్‌గా అతడు లోగోస్‌ను గూర్చి పలికాడు. దాని గమ్యం చేరేవరకు నియమింపబడిన మార్గంలో అది పయనిస్తుందట. ఈ విధంగా లోగోస్ యొక్క ఎఫెక్ట్స్ లేక ప్రాబల్యం లోకం (విశ్వం) మీద నిలిచియుంటుంది, మరియు మానవత్వం యొక్క కట్టకడపటి గమ్యం మీద దాని ప్రభావాన్ని చూపుతుంది.

---

సూచనలు

[1]అపొ. 17:18లో స్తోయికులు, ఎపికూర్యులను గూర్చి ప్రస్తావింపబడింది. [2]Paul Edwards, ed., *The Encyclopedia of Philosophy* (New York: Macmillan Co., 1967), s.v. "Stoicism" and "Zeno of Citium," by Philip P. Hallie.